# ఈస్టర్న్ లడాక్ లోని భారత్-చైనా సరిహద్దు ప్రాంతములలో పరిణామాలపై ప్రెస్ రిలీస్

సెప్టెంబర్ 30, 2014

1. భారత్ మరియు చైనా ల కుదిరిన అంగీకారము ప్రకారము, సెప్టెంబర్ 26-27, 2014 న ఇరు పక్షాలు ఈస్టర్న్ లడాక్ లోని చుమర్ మరియు దేమ్చోక్ ప్రాంతములలో సరిహద్దు దళాలను సెప్టెంబర్ 1, 2014, న ఏ విధముగానైతే మోహరింపబడ్డారో అదే విధముగా తిరిగి పునర్వ్యవస్థీకరించారు. చుమర్ మరియు దేమ్చోక్ ప్రాంతములలో ఇరు పక్షాల సరిహద్దు దళాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభన విజయవంతముగా తొలగిందన్న విషయము తెల్పటానికి స్పాంగూర్ గాప్ లో 30 సెప్టెంబర్ 2014 మధ్యాహ్నమున ఇద్దరు బార్డర్ కమాన్డర్ల మధ్య సమావేశము జరిగింది.

2. సరిహద్దు ప్రాంతములలో శాంతి మరియు ప్రశాంతత నిలిపి వుంచే విషయములను చర్చించుటకు భారత్-చైనా సరిహద్దు విషయాల సంప్రదింపు మరియు సమన్వయ వర్కింగ్ మెకానిజం సమావేశము భారత్ లో 16-17 అక్టోబర్ 2014 న జరపాలని కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి.

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 30, 2014